సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 12 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 18



## దీపాదాస్ మున్షి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు



5 లో



# మినీ మేడారానికి సర్వం సిద్ధం

- నేటి నుండి 15వ తేది వరకు జాతర
- నిత్యం అధికారుల పర్యవేక్షణ
- విధులకు వెయ్యి మంది పోలీసులు
- భక్తుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్
- చిన్నబోయినపల్లి గ్రామం నుండి కొండాయి వరకు...
- తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- జిల్లా అధికారుల సూచనలు భక్తులు పాటించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మ క్క-సారలమ్మ మినీ జాతరకు సర్వం సిద్ధమైంది. చిన్న జాతరకు సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసిన ప్రభుత్వం ఆ మేరకు ఏర్పాట్లు చేసింది. నేటి ) నుండి 15 వరకు జరగనున్న జాతర కు వచ్చే భక్తుల సేవల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మేడారం జాతర పరిధిలోని పూనుగొండ్ల పగిడిద్దరాజు, కొండాయి గోవిందరాజు, బయ్యక్క పేట సమ్మక్క ఆలయాల వద్ద , మేడారం పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి దాదాపు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడ ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ల సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు.జంపన్నవాగు స్నాన ఘట్టాల వద్ద భక్తులు దుస్తులు మార్చుకునేందుకు జీఆరో

మిగతా 2లో..

## జాతరకు సిద్ధం

### నాగులమ్మకు పుట్టమన్నుతో అలంకరణ



2 లో

## గోదావరి పరివాహక ఇసుక క్వారీలపై ముఖ్యమంత్రి దృష్టి

- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
- ఇసుక క్వారీలను తనిఖీ చేసిన అధికారులు

2 లో



### సూర్య కథనానికి స్పందన..

- ఇసుక క్వారీలను తనిఖీ చేసిన ఏటూరునాగారం ఏఎస్పీ, టిఎస్ ఎండిసి అధికారులు
- నిబంధనలు పాటించాలని హెచ్చరిక



2 లో



2 లో

మహ జాతరకు ముస్తాబైన

## నాగులమ్మ ఆలయం

నేడు, రేపు నాగులమ్మ మహా జాతర

# మినీ మేడారానికి సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

షీట్స్ తో 10 తాత్కాలిక డ్రెస్సింగ్ గదులను అందుబాటులో ఉంచారు. భక్తులు జల్లు స్నానాల కోసం కూడా 10 బ్యాటరీ ఆఫ్ ట్యాప్లను ఏర్పాటు చేశారు. చిన్న జాతర కు వ చ్చే భక్తులకు మేడారంలో ప్రశాంత వాతవరణం కల్పించేందుకు పంచాయతీ అధికారులు , సిబ్బంది పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు 30 మాంసం దుకాణాలకు ప్లాస్టిక్ డ్రమ్ములు పంపిణీ చేశారు. వ్యాపారులందరూ వ్యర్థాలను డ్రమ్ములో వేస్తే ప్రతి రోజు సాయంత్రం ఈ నిల్వలను డంపింగ్ యార్డులో పూడ్చివేసేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారు. గత అగస్టు, సెప్టెంబరు నెలల్లో తలెత్తిన వరదల కారణంగా మేడారంలోని రహదారులపై ఇసుక, మట్టి పేరుకు పోయింది. గ్రామంలోని రోడ్లన్నింటిని నీటితో శుభ్రం చేశారు. ఈగలు, దోమల నివారణ కు గ్రామంలో వివిధ రకాల రసాయనా లు పిచికారి చేస్తున్నారు. భక్తుల కోసం ఆర్టీసి బస్టాండ్ కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేసింది. జంపన్న వాగు పై ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు, దుస్తులు మార్చుకునే గదులు అమ్మ వార్లను దర్శించుకునే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళా ఎస్సైలు, కాని స్టేబుళ్లకు విధులు కేటాయించారు. ఇక గుర్తించడానికి బ్లూకోలర్స్ తో పాటు ప్రత్యేక సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా మేడారంలో భక్తుల రద్దీ, దొంగల చేతి వాటం ప్రదర్శించకుండా నిత్యం పర్యవేక్షించేందుకు ఆర్టీసి బస్టాండ్ ప్రాంతం ఆర్టీసి వై జంక్షన్, మేడారం ఐలాండ్ ప్రాంతం , గద్దెల ప్రాంగణం , జంపన్నవాగు తదితర ప్రాంతాల్లో గతంలో ఉన్న సీసీ కెమెరా లను మరమ్మతులు చేయించారు. అన్నింటిని మేడారంలోని కమాండ్ కంట్రోల్ రూమ్కు అనుసంధానించారు. ఫుటేజీలను నిత్యం అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

### విధులకు వెయ్యి మంది పోలీసులు...

నేటి నుండి 15వ తేది వరకు జరగనున్న మినీ మేడారం జాతరకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం నేడు జరిగే మండమెలిగె నుంచి మినీ జాతర పూర్తయ్యే వరకూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న సివిల్, ఏఆర్, సీఆర్పీఎఫ్ నుంచి వెయ్యి మందికి ఎస్పీ శబరీష్ డ్యూటీలు కేటాయించారు. షిఫ్టుల వారీగా కేటాయించే విధులకు ఓఎస్డీ మహేష్ బాబా సాహెబ్ గితే, ట్రాఫిక్ కంట్రోల్ కు ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ , ట్రాఫిక్ పర్యవేక్షకులుగా ఏటూరు నాగాం సీఐ శ్రీనివాస్, ములుగు సీఐ శంకర్ వ్యవహరిస్తున్నారు. ఇక ఆలయ ప్రాంతంలో అడిషనల్ ఎస్పీ(ఏఆర్) సదానందం, డీసీఆర్బీ డీఎస్పీ కిశోర్ కుమార్ బందోబస్తు చేపట్టనున్నారు. ములుగు డిఎస్పీ రవీందర్, పస్రా సీఐ రవీందర్ పర్యవేక్షణ చేయనున్నారు. అయితే ఇప్పటికే రోజు వారీగా 60 నుండి 100 మంది బందోబస్తు చేపడుతున్నారు.

### భక్తుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నంబర్...

మేడారం లో ఈ నెల 12 నుండి 15 వ తేది వరకు జరగనున్న మీనీ జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ములుగు కలెక్టరేట్ లో భక్తుల సౌ కర్యార్థం ములుగు కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన ట్లు అధికారులు తెలిపారు. 18004257109 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో కి తీసుక వచ్చారు.

### మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఈనెల 12(నేటి) నుండిబుధవారం నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. అమ్మ వార్ల ను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచ నలు పాటించాలని తెలిపారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమిం చడం జరిగిందని గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాం టి ఇబ్బందులు గురి కాకుండా ప్రత్యేక ఏర్పాట్లుచేశామని పేర్కొన్నారు. ఏ టూరు నాగారం మండలం కొండాయి , ఐలాపూర్ గ్రామాలలో జరగను న్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఆర్టీసి చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు , తాడ్వాయి , ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భక్తులు అమ్మ వార్ల ను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలన్నారు.



## మహా జాతరకు ముస్తాబైన నాగులమ్మ ఆలయం

**నేడు, రేపు నాగులమ్మ మహా జాతర**



మల్హర్, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీ నగర్ సమీపంలో గల కోయకుంట్లలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నాగులమ్మ తల్లి మహా జాతర ఏర్పాట్లతో సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. పివి నగర్ గ్రామ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ మహా జాతరను నేడు అనగ తేదీ 12, 13 వరకు బుధవారం, గురు వారాల్లో ఈ జాతర ఉత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఉపరితల బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ వారు విద్యుత్ లైటింగ్, తదితర ఏర్పాట్లు చేస్తున్నాట్లు నాయకపోడు సేవా సంఘం నాయకులు తెలిపారు. అంగరంగ వైభవంగా నిర్వహించే నాగులమ్మ తల్లి మహా జాతరకు భక్త జనం అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృప కటాక్షానికి పాత్రులు కావాలని నాయకపోడు సేవా సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

## జాతరకు సిద్ధం

**నాగులమ్మకు పుట్టమన్నుతో అలంకరణ**



ఏటూరునాగారం ఫిబ్రవరి 11మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో నేడు(బుధవారం) నుంచి ప్రారంభం కానును జాతరకు ఏర్పాట్లను అధికారులు, పూజారులు సర్వం సిద్ధం చేశారు. కొండాయి గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజులు, నాగులమ్మ, దొడ్డలోని సారలమ్మ గుడులను ముస్తాబు చేశారు. మంగళవారం నాగులమ్మ గుడిని అడివిలోని పుట్టమన్నును ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో డప్పుచప్పుళ్లతో తీసుకువచ్చి అలంకరించి ముగ్గులు వేశారు. నేటి నుంచి జరిగే జాతరకు అత్యంత వైభవంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు పూజారులు దబ్బగట్ల జనార్ధన్, రాజారం, గోవర్ధన్ తెలిపారు. అలాగే సాలరమ్మ వద్ద గుడిని అలంకరించి నేడు గోవిందరాజుల గుడికి తీసుకుపోవడం జరుగుతుందని సారలమ్మ పూజారి కాక వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం దొడ్డ నుంచి సారలమ్మను గోవిం దరాజుల గుడికి వచ్చిన తర్వాత నాగులమ్మ, గోవిందరాజుల పడిగకు పూ జ లు చేస్తారు. అనంతరం గ్రామ సమీపంలోని గద్దెల వద్దకు సారల మ్మను ప్రతిష్ఠిస్తారు. అనంతరం గురువారం గోవిందరాజులను, నాగుల మ్మను దేవర గుట్ట నుంచి వడ్డెరకుండల్లో తీసుకువచ్చి గద్దెల వద్ద ప్రతిష్టి స్తారు. దీంతో జాతర మొదలవుతుంది. శుక్రవారం భక్తుల దర్శనాల అనం తరం శనివారం వనప్రవేశం జరుగుతుంది. భక్తుల కోసం ఐటీడీఏ ద్వారా చలువ పందిళ్లు, తాగునీటి వసతి, విద్యుత్ దీపాలను అలంకరించారు.


## సూర్య కథనానికి స్పందన..

**ఇసుక క్వారీలను తనిఖీ చేసిన ఏటూరునాగారం ఏఎస్పీ, టిఎస్ ఎండిసి అధికారులు**

**నిబంధనలు పాటించాలని హెచ్చరిక**




మంగపేట, ఫిబ్రవరి 11, సూర్య (మేజర్ న్యూస్ ):ఇసుక రవాణాలో అడ్డదారులు తొక్కుతూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును సూర్య వెలుగులోకి తీసుకువచ్చింది. సోమవారం సూర్య దినపత్రికలో ''తోడేస్తున్నారు'' అనే కథనానికి అధికారులు స్పందించారు. రేజింగ్ కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా నిబంధనలు అతిక్రమించి క్వారీల నుంచి ఇసుకను తరలిస్తున్నా రని కథనం ప్రచురితం కావడంతో, మంగళవారం ఏటూ రునాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ, రెవెన్యూ డివిజనల్ అధికారి యన్ వెంకటేష్ మండలంలోని రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్వారీ నిర్వహకులతో మాట్లాడుతూ నిబంధనలు సరిగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో తహశీల్దార్ టి రవీందర్, టిఎస్ ఎండిసి పిఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## గోదావరి పరివాహక ఇసుక క్వారీలపై ముఖ్యమంత్రి దృష్టి

భూపాలపల్లి సూర్యప్రతినిధి/ కాళేశ్వరం ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్: జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇసుక క్వారీలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సీఎం ఆదేశాలతో పాటు కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ లో ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీలపై భూపాలపల్లి జిల్లా యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఇసుక క్వారీలలో కాటారం సబ్ కలెక్టర్, డిఎస్పి లు రామ్మోహన్ రెడ్డి, క్వారీ పి .ఓ శ్రీరాములు తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా జీరో దందా, ఓవర్లోడ్, అదనపు బకెట్ దందా, అక్రమంగా ఇసుక రవాణా కు ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడంతో జిల్లా వ్యాప్తంగా అలజడి మొదలైంది.





## శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వరంగల్ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శంభునిపేటలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాటాలు బోధించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా ఉత్సాహాంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం శారదాబాయి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సదానందంను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి,మాజీ ఎమ్మెల్యే చల్లా



గీసుగొండ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించి వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు,దొంగల రమేష్,జయపాల్ రెడ్డి,జాకిర్ ఆలీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

### ప్రిన్సిపల్ తిరుపతి



గణపురం ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతిలో100 సీట్లు 7వ తరగతి నుండి 10 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి సూచించారు.




# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి




### అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి

గీసుగొండ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికల నిర్వహణను గ్రామ స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పని చేసి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి అన్నారు. గీసుకొండ, చెన్నారావుపేట, సంగెం మండలాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ల స్వీకరణ నుండి కౌంటింగ్,ఉప సర్పంచ్ ల ఎన్నిక వరకు రిటర్నింగ్ అధికారి పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణ లో అలస్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టాభి,పరమేశ్వర్ లు శిక్షణా ఇచ్చారు.ఈ కార్యక్రమములో సీఈవో రాంరెడ్డి, తహశీల్దార్ యం.డి రియాజుద్దిన్,ఎంపిడిఓ లు వి.కృష్ణవేణీ, రవీందర్,శ్రీవాణి ఎంపీఓ అడేపు ప్రభాకర్, డిటీ రవీందర్,సుపరెడెంట్ కమలాకర్,సీనియర్ అసిస్టెంట్ షాజహాన్,యం ఈ ఓ యాప సాంబయ్య,వివిధ మండలాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు ,పంచాయితి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నాగేశ్వర్ రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ దావూద్

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 11(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్ రావు భార్య అంగన్వాడి టీచర్ కాబట్టి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వము అని అధికారులు తన పేరు లబ్ధి దారుల జాబితా నుంచి తొలగించడం తో మనస్తాపం చెంది మరణించిన అతని కుటుంబాన్ని 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ





దావూద్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున సిపిఎం బృందం నాగేశ్వర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం దావూద్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ అయినంత మాత్రాన ఆమెకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారేనని అన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ ఉద్యోగులుగా ఇంకా గుర్తించబడలేదని అన్నారు. అధికారులు, ప్రభుత్వం అత్యుత్సాహం వలనే నాగేశ్వరరావు ఆత్మహత్యకు ప్రేరేపితం అయ్యాడని అన్నాడు.. నాగేశ్వరావు కుటుంబాన్ని ప్రభుత్వాన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కార్యదర్శి కావేరి సుధాకర్, మంచాల రామారావు, ఇబ్రహీం పాషా, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

### -పిఆర్టియు - టి టి యు నాయకులు

వెంకటాపూర్ (రామప్ప) ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే ఎన్యుమరైటర్లకు ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు పెండ్యాలసలింద్రం, తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్లు వేరు వేరు ప్రకటనలో అధికారులను డిమాండ్ చేశారు. ఎంతో శ్రమకు ఓర్చి సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన ఎన్యుమరేటర్లకు డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా సర్వేలో మొదటి స్థానంలో నిలిచినప్పటికీ ఇంతవరకు వారికి డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఎన్యుమరేటర్లకు డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.





# ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు రూరల్, ఫిబ్రవరి 11 ( మేజర్ న్యూస్ సూర్య) : ఎంపిటిసి, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 87- ఎంపిటిసి, 10- జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే ఎంపిటిసి, జెడ్పీటీసీ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎం పి డి ఓ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.



# జనగామకు జవహర్ నవోదయ విద్యాలయం కావాలి



## ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి

జనగామ అర్బన్, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం (జె.ఎన్.వి) ఏర్పాటు అత్యవసరం అని వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు, కేంద్ర పాఠశాల విద్యా శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీ పాండే లను ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు.నవోదయ విద్యాలయ ఏర్పాటుకు కార ణాలు గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి జె.ఎన్.వి ఎంతో అవసరం.జనగామ జిల్లాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు, వారి పిల్లలకు ఈ స్కూల్ ఉపయోగకరంగా ఉంటుంది.అక్షరాస్యత రేటు తక్కువగా ఉన్నందున, మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ప్రభుత్వం నవోదయ విద్యాలయ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు.జనగామలో రవాణా సౌకర్యాలు మెరుగ్గానే ఉండడంతో, విద్యార్థులకు ప్రయాణ సౌలభ్యం ఉంటుందని స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రిత్వశాఖ సానుకూల స్పం దన ఎంపీ అభ్యర్ధనపై కేంద్ర విద్యాశాఖ అధికారులు సానుకూలంగా స్పందించారని డాక్టర్ కడియం కావ్య తెలిపారు. త్వరలో నవోదయ విద్యాలయం మంజూరయ్యేలా కేంద్ర ప్రభుత్వంతో మరింత కృషి చేస్తామన్నారు.జనగామ జిల్లా ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రతిపాదనను ఆహ్వానిస్తూ, జె.ఎన్.వి మంజూరుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

# మినీ మేడారం జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా అధికారుల సూచనలు భక్తులు పాటించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు రూరల్, ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య) : ఈనెల 12 బుధవారం నుండి ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరకు అన్ని ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని, అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు జిల్లా అధికారుల సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.తాడువాయి మండలం మేడారంలో జరుగనున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజుల నుండి పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగిందని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో భక్తులు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించడానికి నల్లాలు ఏర్పాటు చేయడం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశామని అన్నారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏటూరు నాగారం మండలం కొండాయి, ఐలాపూర్ గ్రామాలలో జరుగనున్న మినీ మేడారం జాతరకు సైతం ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చిన్న బోయిన పల్లి గ్రామం నుండి కొండాయి వరకు, తాడ్వాయి, ఊరటం గ్రామాల నుండి కొండాయి వరకు భక్తులను తరలించడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని సంతోషంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# పన్నుల వసూళ్లు చట్ట ప్రకారం జరగాలి



### మార్చి 31వ తేదీ లోగా 5 కోట్లు వసూళ్లు చేయాలి

### కమర్షియల్ టాక్స్ వసూళ్లు వేగవంతంగా జరగాలి

### ఎల్.ఆర్.ఎస్. కు ప్రాధాన్యత ఇస్తూ భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ సూర్య: పన్నుల వసూలు చట్టప్రకారం జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాల యంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ప్రధాన అజెండా అంశాలైన మున్సిపల్ టాక్స్ వసూళ్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల సేకరణ, ఎల్.ఆర్.ఎస్., భవన నిర్మాణ అనుమతులు తదితర అం శాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిపన్నులు, త్రాగునీటి పన్నులు వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలన్నారు.చెత్త తరలింపు, ప్లాంటేషన్ నిర్వహణ , పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ నిరంతరం జరగాలన్నారు.రోడ్లపై చెత్త వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిని, నిర్లక్షం ప్రదర్శిస్తున్న వారిని గుర్తించి జరిమాన విధించాలని సూచించారు.పట్టణ ప్రకృతి వనాలు, అవన్యూ



ప్లాంటేషన్ తదితర మున్సిపాలిటీ లో నాటిన మొక్కలకు నీరు పోయాలని, వేసవి కాలంలో ఒక్క మొక్క కూడా ఎండిపోకూడదన్నారు. నీటి ట్యాంకర్ లకు జి.పి.ఎస్. సిస్టమ్ పెట్టాలని అధికారులకు సూచించారు. రోడ్లపై, నెల్లుట్ల చెరువు వద్ద, హైవే ప్రక్కన చెత్త వేసిన వారికి 25 వేల వరకు జరిమాన విధించాలన్నారు.వృధా వ్యర్థాల తరలింపు పై అడిగి తెలుసుకున్నారు. వార్డు అధికారులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీన రూ.6.50 కోట్లలో 5 కోట్లు వసూళ్లు చేసిన వారిలో 5గురికి బెస్ట్ ఆఫీసర్ గా అవార్డ్ తో పాటు క్యాష్ ప్రైజ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టాక్స్ పే చేసి ముందున్న వారిని మార్చి 8వ తేదీన లక్కీ డ్రా తీసి బహుమతులు అందజేస్తామన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే రహదారి నిర్మాణ భూములను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

### రైతులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ భూముల సందర్శన పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

మొగుళ్లప ల్లి ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య):గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములుకోల్పోతున్న రైతుల వ్యవసాయ భూముల ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం నేషనల్ హైవే అధికారులతో కలిసిపరిశీలించారు.మొగుళ్ళపల్లి మండలం ఇస్సీపేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే లో భూములు కోల్పుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు



తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలోసుమారు8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతులనుండి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు.రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దీపాదాస్ మున్షి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు



హనుమకొండ, ఫిబ్రవరి 11 , మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ని మంగళవారం హైదరాబాదులో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , గండ్ర సత్యనారాయణ రావు , కేఆర్ నాగరాజు , మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబ య్య లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### రోటీ మేకింగ్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ

### మహిళా సంఘాలు అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి



వరంగల్, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ సూర్య: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగం గా హనుమకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ప్రాంతంలో మెప్మా వారి సహకారంతో ఏర్పాటు చేసిన లహరి చపాతి మేకింగ్ యూనిట్ ను కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ఓం శ్రీ భద్రకాళి గ్రూపు కు చెందిన సభ్యురాళ్ల విన్నపం మేరకు చపాతి తయారీ యూనిట్ ఏర్పాటు కు మెప్మా నుండి ఆర్థిక సహాయం అందజేసి సహకరించడం జరిగిందని తెలిపారు. వినియోగదా రుల అవసరాలను దృష్టి లో ఉంచుకొని యూనిట్ విస్తరించుకొదలిస్తే అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని బల్దియా అందిస్తుందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కు ముందుకు వచ్చే ఔత్సాహిక ఎస్ హెచ్ జీ లను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు దక్కేలా లోన్ లను అందజేస్తూ సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వినియోగదారుల హక్కుల వైస్ చైర్మన్ గామహ్మద్ యాకుబ్ పాషా




ఏటూరునాగారం ఫిబ్రవరి 11మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా ప్రపంచ వినియోగదారుల హక్కులు సంస్థజిల్లా వైస్ చైర్మన్ గా మహ్మద్ యాఖూబ్ పాషాని,జిల్లా ప్రధాన కార్యదర్శి గా పెయ్యల శ్రీకాంత్ ని నియమిస్తున్నట్లు సంస్థా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తేలిపారు. హనుమకొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఇద్దరికీ నియమాక పత్రం అందజేసారు. తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

### శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఐదు రోజులపాటు భజనలు



గణపురం రూరల్, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మ రావు పేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శనివారం వరకు ఐదు రోజులపాటు ధార్మిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించనున్నారుధర్మరావుపేట దేవాలయంలో భజనలకు అవకాశం కల్పించిన వరంగల్ ఉమ్మడి జిల్లా టిటిడి కోఆర్డినేటర్ రామిరెడ్డి కృష్ణమూర్తికి ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి గ్రామస్థులు భజన మండలి సభ్యులు సహకరించాలని సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

# ఆకతాయిలపై పోలీసుల నజర్

### ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

### కస్తూర్బా, మోడల్ పాఠశాలల వైపు పెట్రోలింగ్



గణపురం,ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: మోడల్, కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెల్లే దారిలో ద్విచక్ర వాహనాలపై తిరిగే ఆకతాయిలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఉదయం సాయంత్రం పాఠశాలలకు వచ్చి వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళ్లే వారిని గమనిస్తూ వారి వాహనాల నెంబర్లను నమోదు చేసుకుంటున్నారు. ఉదయం మధ్యాహ్నం రాత్రి వేళల్లో ప్రత్యేకంగా పెట్రోలింగ్ వాహనం ఏర్పాటు చేశారు. కస్తూర్బా మోడల్ పాఠశాలల్లో కలిపి సుమారు 600 మందికి పైగా విద్యార్థులు ఉండడంతో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో పలుమార్లు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. త్వరలో పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు వైపు పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు.

# ఇద్దరి ప్రాణాలను బలిగొన్న వివాహేతర సంబంధం





కన్నాయిగూడెం, ఫిబ్రవరి11(మేజర్ న్యూస్ సూర్య )ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం (కొత్తూరు)గ్రామానికి చెందిన స్వామి, అశ్విని ఇద్దరు కలిసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్సు ద్వారా ఏటూరునాగారం ప్రభుత్వ దవాఖానాకి తరలిస్తుందగా మార్గ మధ్యలోనే మరణించడం జరిగింది. ఈ ఘటనపై కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం తుపాకులగూడెం (కొత్తూరు ) గ్రామానికి చెందిన ఆలం స్వామి, అదే గ్రామానికి చెందిన ఆలం కిరణ్ భార్య అశ్విని కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉందని వారం రోజుల క్రితం ఆలం స్వామి, అశ్విని ఇద్దరు కలిసి ఇంట్లో నుంచి వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు. అశ్విని భర్త కిరణ్ పెద్ద మనుషుల మధ్య పంచాయతీ పెట్టి ఆలం స్వామి వద్ద 3లక్షలు డబ్బులు పొందే విధంగా పెద్ద మనుషులు ఒప్పందం కుదుర్చి, గ్రామ పెద్ద మనుషులు డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయగా ఇద్దరు పురుగుల మందు తాగి మృతి చెందారని మృతుడు ఆలం స్వామి తల్లి అనసూయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భూమిని కాపాడండి

### సీఈవో కు వినతిపత్రం అందజేసిన గ్రామ రైతులు

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన స్థలాన్ని గ్రామంలోని కొందరు ఆక్రమించుకుని అన్యక్రాంతం చేశారని అన్యక్రాంతం అయినా స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలని స్టేషన్ ఘనపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మగ్దుమ్ అలీకి గ్రామ రైతులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీకి సంబదించిన 32 గుంటల భూమిలో కొంత భాగం కొంత మంది గ్రామస్తులు





ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టడం జగిందన్నారు.ఇది ఇలాగే ఉంటె భవిషత్తులో సొసైటీ భూమి లేకుండా పోతుందని కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సొసైటీ భూమిని కాపాడాలని వారు కోరారు.సీఈవో మగ్దుమ్ అలీ మాట్లాడుతూ సొసైటీకి సంబంధించిన 32 గుంటల స్థలంలో ఎస్టిమేషన్ వేసి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.కానీ గ్రామంలో కొంత మంది కొంత స్థలాన్ని దురాక్రమణ చేసి ప్రహరీ గోడ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని డీసివో దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు స్థలాన్ని దూరాక్రమణ చేసిన వారికి నోటీసులు ఇచ్చి తమ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రాజకొము రయ్య, ఇట్టబోయిన రాజయ్య,లింగనబోయిన కొమురయ్య,గుండెబోయిన రాజయ్య,వెలిశాల కనకయ్య, రాజయ్య, పులి సంపత్, లింగనబోయిన బాలరాజు,గుల్ల ప్రకాష్,గాలి ప్రవీణ్,జక్కుల వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా

# కడియం శ్రీహరిదే గెలుపు




### గతంలో పార్టీ ఫిరాయింపులు చేసింది కేసీఆరే

### పీసీసీ మాజీ సభ్యులు గంగారపు అమృతరావు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య):ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా కడియం శ్రీహరిదే గెలుపని పీసీసీ మాజీ సభ్యులు,ఉమ్మడి వరంగల్ ఎస్సీ,ఎస్టీ విభాగం ఛైర్మెన్ గంగారపు అమృతరావు అన్నారు.మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అమృతరావు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ప్రతి పక్షాలు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నాయని అన్నారు.ఎదో జరుగుతుందని అనుకునే వారి ఆశలు అడియాశలుఅవుతాయని పేర్కొన్నారు. కడియంను ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించింది బీఆర్ఎస్ పార్టీ బిక్షతో కాదని ఆయన నీతి నిజాయితీ చూసి గెలిపించారని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ మారినా కూడా నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కడియం కావ్యను ఆశీర్వాదించి పార్లమెంటు ఎన్నికల్లో 1 లక్ష 50 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించిన విషయం ప్రతి పక్షాలు మరిచిపోయి మాట్లాడడం హాస్యాస్పదమ్మన్నా రు. గతంలో రాజయ్య తెలంగాణ సెంటిమెంటుతో గాలిలో గెలిచాడని నియోజకవర్గానికి ఆయన చేసిన అభివృద్ధి ఏమిలేదని విమర్శించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదుల సృష్టికర్త అని నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత ఆయన దక్కుతుందన్నారు. గతంలో ఇన్ని కోట్ల నిధులు ఎవరు కూడా తీసుకువచ్చిన దాఖలాలు లేవని అన్నారు.విజన్ ఉన్న వ్యక్తి కాబట్టి ఆయన అపార అనుభవం అవసరమనే ఉద్దేశ్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కడియంను తమ పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. గతంలో ప్రతిపక్షమనేది లేకుండా చేసి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ అని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఫిరాయింపులపై సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఏది ఏమైనా కాంగ్రెస్ కార్యకర్తలమంతా కడియం వెంటే ఉంటామన్నారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్,జిల్లా నాయకులు ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్, జిల్లా నాయకులు తోట వెంకన్న,అంబటి కిషన్ రాజు,జీడీ రమేష్, గట్టు కొటేశ్వర్,యాకుబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలో

## ఏటూరునాగారం విద్యార్థుల ప్రతిభ



ఏటూరునాగారం ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య :09- ఫిబ్రవరి ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీలో ఏటూరునాగారం కరాటే అకాడమీ కి చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభ కనబర్చారాణి కోచ్ ఎండ్ హుస్సేన్ తెలిపారు. ఊరుగొండ అఖిలేష్ కుమార్ బంగారు పథకం, చరణ్ చంద్రరా బంగారు పథకం, సమీర్ సిల్వర్ మెడల్, విశాల్ సాయి సబ్ జూనియర్ గ్రాండ్ ఛాంపియన్ గా నిలిచారు. విజేతలను ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినందించారు.

### నాట్య మంజరి అవార్డును పొందిన ములుగు బిట్స్ విద్యార్థిని

### విద్యార్థిని ని అభినందించిన ప్రిన్సిపాల్ కె.రజనీకాంత్



ములుగు రూరల్ ,ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని నాట్య కళా మంజరి అవార్డును పొందింది. ములుగు జిల్లా కేంద్రంలోని బిట్స్ హై స్కూల్ కు చెందిన 9వ తరగతి చెందిన విద్యార్థిని ఇ.వినూత్న కర్ణాటకలో శ్రీశాంతి కృష్ణ సేవా సమితి నిర్వహించిన నాట్య పోటీలలో పాల్గొని నాట్య కళా మంజరి అవార్డును పొందారు. అవార్డు పొందిన విద్యార్థిని వినూత్నకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజినీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా గిరిజన యునివర్సిటీకి

# బడ్జెట్‌లో నిధులు కేటాయించి పక్కా భవనాలు నిర్మించాలి

### పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్ మెస్

### కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి

### ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

ఏటూరునాగారం. ఫిబ్రవరి 11మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ములుగు జిల్లా 3వ మహాసభలు సీతారాం ఏచూరి ప్రాంగణంలో మంగళవారం రోజున బి. ఆర్. ఫంక్షన్ హాల్ లో జెండా ఆవిష్కరణ తో ప్రారంభమైనవి.ప్రారంభ సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతు దేశం బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని మొత్తం కూడా ప్రవైట్ కార్పోరేట్ చేయటం



కోసం డిటెన్షన్ విధానం తీసుకు వస్తుంది అన్నారు. మూడు నమ్మకాలు లను విద్యారంగం లో చోపిస్తూ విద్యారంగం మొత్తం ముదనమ్మకల వైపు




విద్యారంగం తీసుకెళ్లటం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కి ఇచ్చిన గిరిజన యునివర్సిటీ కి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా ఎట్లా పక్క భవనాలు నిర్మాణం జరుగుతాయి అని వారు వాపోయారు. రాష్ట్ర పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్య శాఖ కి మంత్రి పదవికి అర్హులు లేక ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ ఏర్పాటు చేయటం లేదు అన్నారు. అదేవిధంగా



అధికారం లో వచ్చి 100 కాదు 200 రోజులు దాటుతున్న ఈ ప్రభుత్వం విద్యార్థులకి ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ రియాంబర్స్ ఇవ్వటం లేదు అన్నారు గత 8 నెలల నుండి పెండింగ్ లో మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకుండా పూర్తి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు అని వారు ప్రభుత్వం విమర్శించారు అదేవిధంగా మధ్యాహ్నం భోజనం పథకం కి నిధులు పెంచకండ నాణ్యత లేని భోజనం ద్వారా విద్యార్థులకి ఫుడ్ పాయిజన్ తో మరణిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుంది అని వారు ఆందోళన వెక్తం చేశారు అద్దె భవన్లో నడుస్తున్న గురుకులకి పక్క భవనాలు నిర్మించాలి అని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.లేని యెడల ఎస్. ఎఫ్. ఐ. ఆధ్వర్యములో సమరశీల పోరాటాలు చేస్తాము హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి, ఉపాధ్యక్షులు సాదు రాకేష్. మోర లక్ష్మణ్,రవితేజ , బాలేశ్వర్ , భరత్,రంజిత్ , స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రైతులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### సంబంధిత అధికారులతో కలిసి గుంటూరు పల్లి, బొల్లికుంట రైతులతో చర్చించిన కలెక్టర్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి11 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం రైతులు భూములు ఇచ్చి సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ఆర్ అండ్ బి ఇరిగేషన్ రెవెన్యూ శాఖల అధికారులతో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణకై గుంటూరు పల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ కి ఎయిర్ పోర్ట్ రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరంగల్ కూడా ఒక స్థానం కలిగి ఉంటుందని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్క రైతు సహకరించాలి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఎయిర్ పోర్ట్ సర్వే కు సంబంధించిన భూములకు హద్దులు నిర్ణయించుటకు రైతులు సహకరించాలన్నారు.అలాగే రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీ కి ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,ఖిలా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు రూరల్, ఫిబ్రవరి 11 ( మేజర్ న్యూస్ సూర్య) : పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి పాఠశాల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ అధికారుల దగ్గర ఉండాలని మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యార్థుల స్థాయిని తెలిపి మార్చిలో వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఇంటి వద్ద కూడా చదివించుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఏ చర్యలు తీసుకున్నారో ఎంఈఓ లు పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు నుండి అందజేయబడినటువంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరు విధిగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకి చదువు యొక్క ఆవశ్యకతను తెలుపుతూనే ఒకవేళ ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు ఎలాంటి తొందరపాటు తప్పు నిర్ణయాలు తీసుకోకుండా జీవితం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏ సి జి ఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

### పిహెచ్ సి, ఎం జె పి పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య ): భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల హాజరు నమోదు పట్టిక, ల్యాబ్, ఫార్మాసి, వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలకుఅందుబాటులో ఉండాలని సూచించారు. సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో ఉపయోగించే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని తెలిపారు.అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను





సందర్శించిన కలెక్టర్ వంటగది, డైనింగ్ హాల్, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి రోజు భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత డైట్ మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు భోజనాన్ని ప్రత్యేక అధికారి, వార్డెన్ తనిఖీ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన కూరగాయలు, మాంసం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునీత, ప్రత్యేక అధికారి శారద, ఏటీపీ లు ప్రభాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక వేధింపులతో బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



భూపాలపల్లి రూరల్, (టేకుమట్ల) ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన చింతల రవి(48) అనే వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం చింతల రవి చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అని , గత కొన్ని సంవత్సరాలుగా అత్తగారు ఊరైన వెలిశాలలో నివాసం ఉంటూ హోటల్ నడుపుతున్నాడని, గత కొన్ని రోజులుగా భార్య సునీతతో గొడవ పడుతూ ఉండేవాడని, భార్య సునీత, మామ ఆనందపు సమ్మయ్య, అత్త భాగ్యలక్ష్మి, మృతుడి మరదలు పూర్ణిమ, తోడల్లుడు ఎల గుండ రవి, మృతుడు రవిని తరచుగా మానసికంగా వేధిస్తూ ఉండేవారని, అత్తమామలు మరదలు తోడల్లుడు వేధింపుల వల్లనే మానసిక పొంగిపోయి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి తల్లి చింతల రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు.





## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్

తొర్రూర్ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య) : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ అన్నారు. మంగళవారంఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు.తొర్రూర్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద (P –PP ACT, MINES ACT) కేసులు పెట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కమీషన్ కు న్యాయవాది గంధం శివ ఫిర్యాదు



వరంగల్ లీగల్: ఫిబ్రవరి 11 :మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాకు చెందిన న్యాయవాది గంధం శివ పై దురుసు ప్రవర్తన,దాడికి పాల్పడ్డ హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, ఎస్సై లు యుగేందర్, పసియొద్దీన్, కానిస్టేబుల్ రమేష్, రవికిరణ్, నాగరాజు లను సస్పెండ్ చేసే విధంగా వరంగల్ పోలీస్ కమీషనర్ ను ఆదేశించాలని కోరుతూ బాధిత న్యాయవాది గంధం శివ మంగళవారం తెలంగాణ ఎస్సి ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్యా ను కలిసి ఫిర్యాదు చేశారు. తనపై ట్రాఫిక్ సిఐ సహ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి, ఏక పక్షంగా దాడి చేసి అవమాన పరిచిన సదరు పోలీసు సిబ్బందిని పోలీస్ అధికారులే వెనుకేసుకొస్తున్నారని, వారిని కాపాడే ప్రయత్నం లో పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని, అందువల్లనే సదరు సీఐ సీతారెడ్డి ఇచ్చిన పిర్యాదు పై ఈనెల 3 వ తేదీ న వెంటనే తనపై కేసు నమోదు చేశారని ఈ క్రమంలో తాను కూడా దాడికి పాల్పడ్డ సదరు పోలీసులపై ఇచ్చిన ఫిర్యాదు పై సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేసిన అనంతరం ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేయడం లో మతలబు స్పష్టంగా అర్థం అవుతుందని ,తక్షణమే తనపై దాడి చేసిన సిఐ సహ సిబ్బందిని సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదు చేశారు.

## నేడు కాళేశ్వరం కు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

కాళేశ్వరం ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ సూర్య): వర్షాకాలంలో వచ్చు వరదలపై అవగాహన కొరకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారిచే 12-02-2025 బుధవారం ఉదయం 10:00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయంలో అవగాహన కార్యక్రమము నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కాళేశ్వరం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

వెంకటాపూర్ (రామప్ప) ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ సూర్య : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ మండల పరిధిలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు పొందేందుకు చేసే మౌలిక ఏర్పాట్లపై మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసినారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వెల్నెస్ సెంటర్ పరిసరాలను పరిశీలించి నాటిన ఔషధ మొక్కలను, రికార్డులను, మందుల నిల్వల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపు పొందినట్లయితే మౌలిక సదుపాయాలతో పాటు, ప్రజలకు ఉచిత మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని సిబ్బందికి తెలిపారు. అందుకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి జాతీయ నాణ్యత ప్రమాణాల గుర్తింపును పొందాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని





నిర్వహించి సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. జాతీయ కార్యక్రమాల లక్ష్యాలను 100% చేయాలని ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసూతులను చేయించాలని సిబ్బందికి ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సంఘమిత్ర, ఆరోగ్య కార్యకర్త ఫాతి మున్నీసా, స్వర్ణలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఎలుకుర్తిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

### రామప్ప ఆలయంలోని శిలాశాసనాల్లో ఎలుకుర్తి నరసింహస్వామి ఆధారాలు

### కాకతీయుల కాలంనాటి ఆలయానికి ఆదరణ కరువు

### నేటి నుంచి జాతర



గీసుగొండ,ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో స్వయంభువుగా వెలిసిన వేణుగోపాల సహిత శ్రీలక్ష్మి నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు లక్ష్మి నరసింహస్వామి కళ్యాణం వైభవంగా జరగనున్నట్లు ఆలయ వంశ పారంపర్య అర్చకులు పురుషోత్తమ చారి తెలిపారు.12 న ఉదయం సుప్రభాత సేవ,హోమము, ధ్వజారోహణము, బలిహరణ, ఆరగింపు, తీర్థప్రసాదర వితరణ,సాయంత్రం ఏదురుకోల్లు, ఏడు గంటలకు కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.13వ తేదీ సాయంత్రంతో జాతర ముగుస్తుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

#### ఆలయ ప్రాముఖ్యత

కొన్ని వందల సంవత్సరాలక్రితం కాకతీయల కాలంలో వారి సామంత రాజులలో గొప్పవారైన రేచెర్ల రుద్రసేనాని ఎలుకుర్తి గ్రామాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించాడని,ఇతనే పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని నిర్మించాడని,ఈ రేచెర్ల రుద్రసేనాని ఎలుకుర్తిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్రలో ఉందని అన్నారు.వీరితో పాటు కాకతీయ రాజులైన గణపతిదేవుడు, రుద్రమదేవి,ప్రతాపరుద్రుడు కూడా ఈ దేవాలయంలో పూజలుచేసినట్లు ఎలుకుర్తిలోని శిలాశాసనాల్లో,రామప్ప దేవాలయంలోని శిలాశాసనాల్లో ఆధారాలు ఉన్నాయని,నాటి నుండి నేటివరకు పూజలందుకుంటుదని అన్నారు.ఎలుకుర్తి దేవునిగుట్ట జాతర మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఎలుకుర్తిలోని దేవునిగుట్ట మీదవున్న స్వయంభువుగా వెలసిన నరసింహస్వామి జాతరలో ప్రభ బండ్లతో గుట్టచుట్టూ తిరుగుతూ అంగరంగవైభవంగా జాతర నిర్వహించే వారని,ఈ స్వయంభూ నరసింహ స్వామి జాతర విషయాలు రామప్ప దేవాలయంలోని శాసనాల్లో ఆధారాలున్నాయని,ఇంతటి ప్రాశస్త్యం కలిగిన దేవునిగుట్ట జాతర ఆదరణకు నోచుకోకపోవడంతో గత 80-90 సంవత్సరాల నుండి నిర్వహించడం లేదని నిర్వాహకులు తెలిపారు.కాగా గత 4 ఏళ్ల నుండి జాతర ను అందరి సహకరంతో జరుపుతున్నట్లు ఆలయ అర్చకులు పురుషోత్తమ చారి తెలిపారు.





# ఫిబ్రవరి 28న ఢిల్లీ లో జరిగే సదస్సును జయప్రదం చేయండి




తొర్రూర్ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవికోరారు.గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 28న చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనంఅవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తి కి కలుగుతున్న అపార నష్టాల పై చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనార్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధాని అమలు చేస్తున్న విధానాల మూలంగా కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అకాశానికి పెరుగుతున్నాయ అన్నారు. వారి ప్రయోజనాల కోసమే నేడు కేంద్రంలో ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తూ కార్పొరేటర్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇతర అనేక సమస్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను చేపట్టనున్నామని ఆయన అన్నారు. అందులో భాగంగా ఈనెల 10 నుంచి 25 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను సంఘటిత పర్చనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, తొర్రూర్ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింత నవీన్, ఏఐయుకే ఎస్ డివిజన్ నాయకులు గజ్జి యాకయ్య, టి యు సి ఐ జిల్లా నాయకులు తండా నరేష్ తో పాటు సురేందర్,యాకయ్య,రాజు వెంకన్న,రామూర్తి,రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి పడితే ఇండ్ల పై రాళ్ల వర్షమే...!



## పన్ను వసూళ్ల లో పురోగతి అవసరం

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ఈ- సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి11 మేజర్ న్యూస్ (సూర్య): పన్ను వసూళ్ల లో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు.బల్దియా పరిధి నక్కల గుట్ట సర్కిల్ కార్యాలయం లో గల సి ఎస్ సి సెంటర్,ఈ-సేవా కేంద్రాన్ని కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రోజు వారిగా పన్ను వసూళ్ల తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకునే తరుణం లో పన్ను వసూళ్ల లో వేగం పెంచి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు.వినియోగదారులకు పన్ను చెల్లింపు సంబంధిత రసీదు అందజేయాలని అన్నారు. ఇందుకోసం ప్రింటర్ ఏర్పాటు చేసుకోవడం తో పాటు రిజిస్టర్ లో నమోదు తప్పనిసరి అని,నెల వారి వసూళ్ల సంబంధ రికార్డు నిర్వహించాలని తెలిపారు. కమిషనర్ ప్రజల అవగాహన కోసం పన్నులు చెల్లించాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



**బయందోళనలో కాలనీ ప్రజలు**

**రాళ్ల భయం.. మూఢ నమ్మకాల నుంచి పోలీసులు విముక్తి కల్పించాలి**

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి,ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్ (సూర్య ):చీకటి పడితేచాలు ఆ కాలనీ లోని ఇండ్ల పై ప్రజలంతా రాళ్ల భయంతో హడలెత్తి పోతున్మారు. నలు దిక్కుల నుండి ఇళ్లపై రాళ్ళ వర్షం కురుస్తుండడంతో అక్కడి ప్రజలకు రాత్రంతా జాగారమే.. దెయ్యమో.. భూతమో.. లేక ఎవరైనా చేతబడి చేశారో ఏమో అని తెగ ఆందోళన చెందుతున్నారు.. రాత్రంతా కునుకు లేకుండా గస్తీ నిర్వహిస్తున్నారు.. అక్కడ ఏం జరుగుతుంది... ? ఎవరికీ అంతుచిక్కని ఆ వింత సమస్యను తెలుసుకుందాం దెయ్యమో.. భూతమో.. రాళ్ల వర్షంతో ప్రజలు జాగరమే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీ చీకటి పడితేచాలు ఇక్కడి ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. నలు దిక్కుల నుండి ఇళ్లపై రాళ్ల వర్షం కురుస్తుంది. గత కొన్ని రోజులుగా రాత్రి 7 గంటల నుండి 12 గంటల వరకు ఇండ్లపై ఇలా రాళ్లు, మట్టి పెళ్లలు పడటంతో ఈ కాలనీ వాసులు గజ గజ వనికి కిపోతున్నారురాళ్ల భయం వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. దీంతో స్థానికులు రాత్రంతా కాపలా కాస్తున్నారు. చీకటి పడితేచాలు ఇళ్ల పై రాళ్ల శబ్దాలతో వణికిపోతున్నారు. ఆ ప్రాంతవాసులు ఏ ఇంటి పై కప్పులపై చూసినా రాళ్ల కుప్పలు కనిపిస్తున్నాయి.. రాళ్ల భయం నుండి విముక్తి కల్పించండని పోలీసులు, మున్సిపల్ అధికారులకు స్థానికులు మొర పెట్టుకుంటున్నారు. రాళ్లతో పాటు కాలనీకి చెందిన రాపోలు దర్గయ్య అనే వ్యక్తి ఇంటి ముందు పసుపు, కుంకుమ, ముగ్గులతో కొబ్బరి కాయలు కొట్టి, దీపం వెలిగి



ఉంటుంది.. ఇది చూసి తట్టుకోలేక వారు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళంవేసి వలస వెళ్లిపోయారు.. ఐతే ఏదో శక్తి కాలనీని ఆవహించిందని దెయ్యమో.. బూతమో.. తమను పగబట్టి ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.. లేక ఎవరైనా చేతబడి చేసి ఉంటారని ఉలిక్కి పడుతున్నారు. రాళ్ల భయం.. మూఢ నమ్మకాల నుంచి పోలీసులు విముక్తి కల్పించాలి ఎవరైనా ఉద్దేశ పూర్వకంగానే ఇలా చేస్తున్నారా.. ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.. ఎందుకు ఇలా జరుగుతుంది ? ఇలా చేయడం వల్ల ఎవరికి లాభం అనేది అంతు చిక్కడం లేదు స్థానికులు రాత్రంతా గస్తీ తిరుగుతూ ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు.. ఇప్పటికైనా పోలీసులు - ఉన్నతాధికారులు స్పందించి వీరికి రాళ్ల భయం.. మూఢ నమ్మకాల నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

# విపత్తుల సమయంలో ఆపదమిత్ర వాలంటీర్లు ఉత్తమ సేవలను అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు అత్యుత్తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు 12 రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఇతర శాఖల సమన్వయంతో సహాయక






చర్యల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాల నుండి కాపాడటంలో ఆపద మిత్ర వాలంటీర్లు సేవలందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించవచ్చనే మెలకువలను ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. హనుమకొం డ జిల్లా ఫైర్ అధికారి కొండం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మేము చెప్పే మెళుకువలు నేర్చుకొని ఆపద కాల సమయంలో వారిని రక్షించు కోవడానికి మరియు పక్కవారిని కూడా రక్షించుకోవడానికి, పనికి వస్తాయని అంతేకాకుండా సమాజ సేవ చేసిన వారమవుతావని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఫైర్ అధికారి కె వెంకట సతీష్ కుమార్, హసన్పర్తి తహసిల్దార్ ప్రసాద్, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి**

**వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రత పాటించాలి**

**ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**ఆరోగ్య సూత్రాలను పాటించి ఆదాయాన్ని పెంపొందించుకోవాలి**

**మహిళలు అరుణను ఆదర్శంగా తీసుకోవాలి**

**వర్ధన్నపేట ఏపీఎం వీర్ల వేణు**



వర్ధన్నపేట,11ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య): బాలింతలు గర్భిణీలతో పాటు మహిళలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించబడుతుందని సెర్ప్-డిఆర్డిఏ ఏపిఎం వీర్ల వేణు అన్నారు.డిఆర్డిఏ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (పీడీ) కౌసల్యాదేవి ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలో బృందావన మహిళా సమైక్య కార్యాలయంలో సోమ మంగళ రెండు రోజులపాటు (హెచ్డీ) మానవ అభివృద్ధి సూచికాలపై వివో ప్రతినిధులకు వివోఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ఏపీఎం వేణు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పని దినాలు పెరుగుతాయని తద్వారా ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి ప్లాస్టిక్ నివారణకు ప్రత్యేక కృషి చేయాలని కోరారు.ప్రతిరోజు తినే ఆహారంలో పండ్లు,పాలు,కాయకూరలు,పప్పు దినుసులు తప్పనిసరిగా తీసుకోవడం ద్వారానే రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనదని తెలిపారు.ముందుగా ఇల్లంద తుంగభద్ర వివో,ఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు ఇటీవల దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన సందర్భంగా వర్ధన్నపేట సభ్య సమైక్యల ప్రతినిధులందరూ, క్షేత్రస్థాయి సిబ్బంది పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సమావేశంలో ఎస్విఈపి ఈపీఎం అశోక్,సీసీలు గోలి కొమురయ్య,స్వామి, రమేష్, ప్రతినిధులు సునీత,రజిత,వివిధ గ్రామాల అధ్యక్షులు స్వప్న, పుష్ప, సరిత,నజీమా, మౌనిక, ఎల్లమ్మ, సంధి పద్మ, భవాని,వివోఏలు కవిత, జ్యోతి,దయాకర్,పద్మ,రమ, కొండేటి సుమన్,రాయపర్తి వర్ధన్నపేట పర్వతగిరి ఎస్వీఈపి సిఆర్పిలు మెహబూబా,సునీత,కవిత, మౌనిక, మాధవి, మేనక, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సమ్మక్క సారక్క జాతర విజయవంతం చేయండి



జఫర్ గడ్, ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో గల తూర్పు గుట్ట క్రింద గల అతి ప్రాచీన సమ్మక్క సారక్క జాతర గద్దెను భక్తుడు కుల్ల కర్ణాకర్ గత సంవత్సరం సమ్మక్క సారక్క జాతర గద్దెలను పునర్నిర్మించి జాతర ప్రారంభించారు. సందర్భంగా ఈ సంవత్సరం ఈనెల 12 నుండి మొదలయ్యే జాతరను భక్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భక్తులకు కర్ణకర్ విజ్ఞప్తి చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

నర్సింహుల పేట ఫిబ్రవరి 11 సూర్యా మేజర్ న్యూస్. ఇసుక అక్రమ చేస్తే చర్యలు తప్పవు, మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకే ఐపీఎస్ మంగళవారం మండలంలోని ఆకేరు పరివాహక ప్రాంతాల్లో కొమ్ములవంచ, రామన్నగూడెం, కౌసల్యాదేవుపల్లి, ముంగిమడుగు, జయపురం గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సూచించారు కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ అధికారులను అదేశించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఇప్పుడు జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద పి డి పి పీ ఏ సిటీ మినిట్స్ అట్రాక్సిట్ కేసులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా తెలిపారైన తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐ లు తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



### ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన కార్మిక నేత జే సుధాకర్

హనుమకొండ, ఫిబ్రవరి 11 : కాకతీయ వైద్య కళాశాల ఉమెన్ అండ్ మెన్స్ హాస్టల్ నందు 86 మంది కార్మికులకు గత 7 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వీరందరికీ వెంటనే 7 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ మాట్లాడుతూ 86 మంది హాస్టల్ వర్కర్స్ 7 నెలల గా వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం నుండి పని బంద్ చేసి ఆందోళన చేస్తామని అధికారులకు తెలియచేశారు. ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి 7 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే ఎం సి బ్రాంచి నాయకులు అల్లం రమేష్ , రాణి, రాజకుమారి, రాము, శశి , మంద కవిత , రవి , బాబు, వంశీ , సుమన్ , నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 28న ఢిల్లీ లో జరిగే సదస్సును జయప్రదం చేయండి




తొర్రూర్ ఫిబ్రవరి 11 మేజర్ న్యూస్ (సూర్య)ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవికోరారు.గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద ఫిబ్రవరి 28న చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనంఅవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తి కి కలుగుతున్న అపార నష్టాల పై చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనార్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రధాని అమలు చేస్తున్న విధానాల మూలంగా కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు అకాశానికి పెరుగుతున్నాయ అన్నారు.

వారి ప్రయోజనాల కోసమే నేడు కేంద్రంలో ప్రభుత్వం అనేక చట్టాలను చేస్తూ కార్పొరేటర్ దిగ్గజాలకు దోచి పెడుతున్నారని అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న ఇతర అనేక సమస్యలను ఆల్ ఇండియా సదస్సులో చర్చించి ప్రజా చైతన్య కర్తవ్యాలను చేపట్టనున్నామని ఆయన అన్నారు. అందులో భాగంగా ఈనెల 10 నుంచి 25 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను సంఘటిత పర్చనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, తొర్రూర్ సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి చింత నవీన్, ఏఐయుకే ఎస్ డివిజన్ నాయకులు గజ్జి యాకయ్య, టి యు సి ఐ జిల్లా నాయకులు తండా నరేష్ తో పాటు సురేందర్,యాకయ్య,రాజు వెంకన్న,రామూర్తి,రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ లైబ్రరీకి ఉచితంగా పుస్తకాలు పంపిణీ




కేసముద్రం, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, బ్రహ్మ సమాజ్ సౌజన్యంతో మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా వ్యవ స్థాపకుడు, సైంటిస్ట్ మోహన్ గైడెన్స్ మేరకు మంగళవారం పాఠశాలలో ని 10వ తరగతి విద్యార్థు లకు ఆల్-ఇన్-వన్ గైడ్స్, పాలిటెక్నిక్,జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్,ఇంగ్లీష్ వ్యాకరణం,డిక్షనరీ,పెన్స్, రీజనింగ్,స్పోకెన్ ఇంగ్లీష్, అబ్దుల్ కలాం,వివిధ పుస్తకాలు విద్యార్థులకు, స్కూల్ లైబ్రరీ కి ఉచితంగా పంపిణి చేసినట్లు ఫౌండేషన్ సేవా సైనికులు సుమన్, రిస్క్ ఇన్విస్టి గేషన్ స్పెషలిస్ట్ నరేష్ తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు సుమన్,నరేష్ విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్, ఐఐటి, నీట్, మిగతా ముఖ్యమైన పోటీ పరీక్షలపై అవగాహన, నాణ్యమైన చదువు, సమయం విలువ గూర్చి తెలియజేస్తూ,పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ 2010 వ సంవత్సరం నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, అవకాశాలను అందిస్తూ వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో ముందుకుసాగుతోందని వారు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, గంగుల కమలాకర్, పీడీ కొమ్ము రాజేందర్, బొల్లెద్దు చందర్ మాట్లాడుతూ..ఫౌండేషన్ పుస్తకాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్ జె యు - ఎన్ యు జె (ఇండియా) మండల కమిటీ అధ్యక్షులుగా మంద విక్రమ్




కేసముద్రం,ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) కేసముద్రం మండల కమిటీని మంగళవారం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.కేసముద్రం మండల అధ్యక్షులుగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన గంధసిరి యాకయ్య,కోశాధికారిగా నారాయణపురం గ్రామానికి చెందిన తాడూరి ఉమా మహేష్ ను,ఉపా ధ్యక్షులుగా సోమారపు శ్రీరాములు,కందుకూరి రాజేంద్ర చారి, కార్యవర్గ సభ్యులుగా చల్లమల్ల కిరణ్, మిట్ట గడుపుల మహేందర్, జన్ను శ్రీను, కాసు సతీష్, బోద ప్రశాంత్ ,గంధం భరత్, జగన్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు మంద విక్రమ్ మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ, నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టులుగా అనేక సమస్యలను ఎదుర్కొం టూ వృత్తిలో నిత్యం అనేక ఆటుపోట్లను ఎదుర్కొం టున్న జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా బాధ్యులకు,సంఘం సభ్యులకు ఈ సందర్భంగా మంద విక్రమ్ తో పాటు కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ







### ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి-ఆర్డిఓ రమేష్ రాథోడ్

ధర్మసాగర్ ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్) ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ సర్పంచుల ఎన్నికలు సజావుగా జరిపించాలని ఆర్డీవో రమేష్ రాథోడ్ కోరారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని ఆర్డీవో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న అందరూ కమిషన్ నియమ నిబంధనలు పాటించి ఎన్నికలు సజావుగా నిర్వహించాలని కోరారు. మండలానికి సంబంధించిన అందర్నీ ఒక గ్రూపుగా వాట్సప్ క్రియేట్ చేసి వారికి ఆదేశాలు, సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు వారి వారి సందేహాలను సైతం నివృత్తి పరుచుకునేలా ఉన్నతాధికారులు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జీ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ అఫ్జల్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఆర్వోలు ఏఆర్వోలు పాల్గొన్నారు.

## ఆదివాసుల అభివృద్ధికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం





### తుడుందెబ్బ, రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి.

కొత్తగూడ ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్ (సూర్య ) ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీకృత గిర్జనాభివృద్ధి సంస్థ( ఐ టి డి ఎ)లకు నిధులు కేటాయించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన( ఐ టి డి ఎ) లను పునరుద్ధరణ చేస్తామని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి పోతున్నా కేవలం పేపర్ ప్రకటనల ద్వారా నే ఆదివాసీ గిరిజనులను ఊరించడం సమంజసం కాదని తుడుందెబ్బ పేర్కొంటుంది.తెలంగాణ రాష్ట్రము లోని,గత బిఆర్ యస్ పార్టీ ప్రభుత్వం 10ఏళ్లుగా షెడ్యూల్ ఏరియా చట్టాలను అమలు చేయక పోగా, ఉల్లంగనకు పాల్పడి ఏజెన్సీ ప్రాంతంలో ని విలువైన సహజ వనరులను ఇక్కడి ప్రజల భాగస్వామ్యం లేకుండానే అప్పటి ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగిన వారు దోపిడీ చేశారని అదే కాకుండా ఐటీడీఏ లకు,ఎలాంటి నిధులు కేటాయింపు చేయకుండా ఐటీడీఏ కార్యాలయాలను అస్త వ్యస్తం చేసి పూర్తిగా నిర్వీర్యం చేసి ఆదివాసీ గిరిజన ప్రజలను మోసం చేసి ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా అభివృద్ధికి దూరం చేసిందని,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉంటామంటూనే ఐటీడీఏ లకు ఇప్పటికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని గత ప్రభుత్వం మాదిరిగానే వనరుల దోపిడీకి పూనుకుంటూ ఆదివాసీల హక్కులను, కాల రాస్తుందని చట్ట విరుద్ధంగా వనరుల దోపిడీ చేసే విధానంను తక్షణమే మానుకోవాలని ఆదివాసీ గిరిజనుల భాగస్వామ్యంతో, మాత్రమే ఏమి చేసిన అవకాశం ఉంటుందని షెడ్యూల్ ఏరియా చట్టాలు చెబుతున్న అవి ఏవి తమకు పట్టవన్న చందంగా వనరుల తరలింపు జరుపుతున్నారని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల భారత రాజ్యాంగ హక్కులు,చట్టాలను అమలులో ఉన్న ప్రాంతంలో ఆకృత్యాలకు పూనుకోవద్దని ఐటీడీఏ లను ప్రక్షాళన చేసి ఆ కార్యాలయాలలో చిత్తశుద్ధితో పని చేసే అధికారులను నియమించి నిధులను కేటాయించి ఆదివాసీ గిరిజనులకు సంక్షేమ ఫలాలను అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్,జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, అలెం జంపయ్య,ఈక విజయ్ కుమార్,వజ్జ రవి,సిద్దబోయిన లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.

### విద్యను అర్థం చేసుకొని అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు

### జడ్.పి.హెచ్.ఎస్ ఆంగ్ల ఉపాధ్యాయుడు రామయ్య

### ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కుఇద్దరువిద్యార్థులు ఎంపిక





నెల్లికుదురుఫిబ్రవరి11మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే విద్యను అర్థం చేసుకొని అభ్యసించాలనిజడ్.పి.హెచ్.ఎస్ ఆంగ్ల ఉపాధ్యాయుడు రామయ్య అన్నారు.మంగళవారం మండలంలోని రాజుల కొత్తపల్లిజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నుండిఆంగ్ల ఉపాధ్యాయుడు రామయ్యఅందించిన ప్రోత్సాహంతోఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష రాసి కేంద్రం అందించేనాలుగు సంవత్సరాలస్కాలర్షిప్ ని గుండెల దివ్య(మల్లయ్య),వరిపెల్లి భవ్య(రమేష్)లు ఎంపికయ్యారు.అనంతరంఉపాధ్యాయుడు రామయ్య మాట్లాడుతూ విద్యార్థులుపరీక్ష రాయడానికివారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి,గ్రామంలో దాతలను గుర్తించడంతో బొమ్మెరశ్రీనాథ్,కొండేటి నరేష్ రెడ్డి,స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు అందించడం జరిగిందని,విద్యార్థుల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### నారాయణపురంలో రెవెన్యూ అధికారుల సర్వే



కేసముద్రం,ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ ఇటీవల కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గత రెండు రోజుల నుండి నారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సరిహద్దులను పరి శీలిస్తున్నారు.అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల తో సర్వే చేయనున్నట్లు సదరు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు యం. లోర్డు, ఎం. బుచ్చయ్య, సర్వేయర్లు లక్ష్మణ్, వెంకన్న,ఉపేందర్,శివయ్య, ఆర్ ఐ బాబు, జూనియర్ అసిస్టెంట్లు సుధాకర్, బిక్షపతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

కన్నబిడ్డలకు విషం ఇచ్చిన కసాయి తల్లి

### అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్నారని నిర్వాకం

డోర్నకల్ 11: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని జోగ్యతండాలో ఓ కసాయి తల్లి తన కన్నబిడ్డలపై విష ప్రయోగంచేసి రాక్షసత్వాన్ని చాటింది.అమ్మతనాన్ని అంగడి సరుకు చేసి తన ప్రేగు బంధాన్ని తనే తెంచాలని చూసింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జోగ్యతండాకు చెందిన వాంకుడోతు.వెంకటేష్ కు ఉషా అనే మహిళ తో సుమారు 10సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి ఒక బాబు,పాప వరుణ్ తేజ్ (7),నిత్యశ్రీ(5) ఉన్నారు.కొన్ని నెలల క్రితం వెంకటేష్ మరణించగా ఉషా తనకు పరిచయస్తుడైన వ్యక్తితో అక్రమసంబంధం ఏర్పరచుకొని తన అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్న పిల్లలను అడ్డు తోలగించుకోవాలని కూల్ డ్రింక్ లో గడ్డి ముందు కలిపి తాగించింది. పిల్లలు వాంతులుతో అపస్మారక స్థితిలోకి వెళ్ళగా గమనించిన స్థానికులు ఖమ్మం లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు వారిని పరిశీలించిన డాక్టర్లు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు ఇది గమనించిన తల్లి తాను కూడా విషం తాగినట్లు నటించి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సమాచారం గ్రహించిన పిల్లల నాన్నమ్మ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఈ విషయం బహిర్గతమైంది తమ కుమారుడికి కుడా విషం ఇచ్చి చంపి ఉండోచ్చని దానిపై కుడా విచారణ జరిపించాలని ఫిర్యాదుదారురాలు తెలిపింది

# అక్రమ ఇసుక రవాణాకు చెక్

## ఎస్సై రమేష్ బాబు

**తప్పించుకునే అవకాశం లేకుండాపిడిపిపియాక్ట్,మైన్స్ యాక్ట్ చర్యలు...**



నెల్లికుదురు ఫిబ్రవరి11మేజర్ న్యూస్(సూర్య) ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పిడిపీపీ యాక్ట్,మైన్స్ యాక్ట్ పై చర్యలు తీసుకుంటామనిఎస్సై రమేష్ బాబు అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకుమండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఎస్సై మాట్లాడుతూ మండలంలోని మేచరాజుపల్లి,ఎర్రబెల్లి గూడెం,కాచికల్,రామన్నగూడెం,నెల్లికుదురు బ్రాహ్మణ కొత్తపెల్లి,మదనతుర్తి,మునిగలవీడు గ్రామాలకు సమీపంలో ఉన్నఆకేరువాగులోఇసుకతరలించడానికిఅనుమతి లేకుండాఅక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలుచేసుకుంటామని,మైన్స్ యాక్ట్ ప్రకారం కేసులుపెట్టడం జరుగుతుందని హెచ్చరించారుఇసుక తరలించేప్రదేశాలకు సమీపంలో కందకాలతవ్వకాలు చేపట్టడం జరిగుతుందని,అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లనుస్వాధీన పరుచుకొనిన్యాయస్థానానికి అప్పగించడం జరుగుతుందని అన్నారు.ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ వారిపై పాత కేసులు ఉన్నట్లయితేవాటిని పరిగణలోకి తీసుకొనిశిక్ష రెట్టింపుచేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులుఉన్నారు.

## కాలువల ద్వారా నీళ్లు అందించాలి

**- నియోజకవర్గ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి**

**- మంత్రికి వినతి పత్రం అందజేత**



మరిపెడ,ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య):కాలువల ద్వారా నీళ్లు అందించి,60,40 డిబిఎం రెండు కాలువలలో రైతులకు సాగునీరు అందించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, డోర్నకల్ నియోజకవర్గ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని హైదరాబాదులో నీటిపారుదుల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మంగళవారం మంత్రికి వినిత పత్రం అందజేశారు

# ధర్మసాగర్ గ్రామపంచాయతీ కుర్చీ

# ఎవరికి దక్కుతుంది




**అన్ని పార్టీలకు అభ్యర్థులు ఉన్నా**

**అధికార పార్టీ అభ్యర్థుల ప్రచారం షురూ**

**చరిత్రలో విపక్షాలదే పై చేయి**

**చరిత్ర తిరగరాస్తాం కాంగ్రెస్ పార్టీదే అధికార పీఠం**

**జంగా రాఘవరెడ్డి వివరణ**

ధర్మసాగర్ ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల చేయటంతో ధర్మసాగర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఆశావహులు ప్రచారం షురూ చేశారు. మరోసారి గ్రామ చరిత్ర చూస్తే ఒకే ఒక్కసారి అధికార పార్టీకి సంబంధించిన సర్పంచ్ కి ప్రజలు పట్టం కట్టారు. ధర్మసాగర్ మండల కేంద్రం కమ్యూనిస్టు వర్సెస్ కాంగ్రెస్ గా అనేక సంవత్సరాలు పోరాటాలు చేసుకుని ఢిల్లీ నుండి గల్లీ వరకు ధర్మసాగర్ చరిత్రను చాటిచెప్పారు. అలాంటి గ్రామపంచాయతీలో వరుసగా కమ్యూనిస్టులే రాజ్యమేలారు. తొలి సర్పంచ్ గా (ఇటీవల కొంతమంది సర్పంచ్ సేకరించిన ఫోటోలు ఆధారంగా) గుర్రపు గౌరయ్య మొదలుకొని బిరుదు రాజు దుర్గరాజు , గుర్రపు వీరయ్య, తోకల రాజిరెడ్డి కమ్యూనిస్టు పార్టీకి చెందిన సర్పంచులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా బిజెపి పార్టీకి చెందిన శేఖర్ సర్పంచ్ గా గెలిచారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇమ్మడి ప్రభాకర్ బీజేపీ నుండి గెలుపొందారు, టిడిపి ప్రభుత్వంలో కూను రాజు బిజెపి అభ్యర్థిగా గెలుపొందారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో బత్తిని అనిత టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా కొలిపాక రజిత బిజెపి అభ్యర్థిగా గెలుపొందారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి శరత్చంద్ర ప్రసాద్ సర్పంచిగా గెలిచారు. ఇలాంటి చరిత్ర గల ధర్మసాగర్ గ్రామపంచాయతీలో నేడు అన్ని పార్టీలు పోటీకి సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పక్షాన గుర్రపు ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షునిగా ఉంటూ సర్పంచ్ టిక్కెట్లు ఆశించి తనకే వస్తుందని ప్రచారం చేస్తున్నారు. అదే పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ రొండి రాజు, మాజీ సర్పంచ్ భర్త రమేష్ లో ఇప్పటికే ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ సైతం ముగ్గురు నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది. బిజెపి పార్టీకి చెందిన ఇరువురు అభ్యర్థుల సైతం సర్పంచ్ పోటీలో నిలబడినట్లు ప్రచారం చేస్తున్నారు. గత చరిత్రతో పోల్చుకుంటే నేడు ఎన్నికల ఖర్చుతో పాటు వ్యక్తిగత ఇమేజ్ సైతం ఈ ఎన్నికల్లో పనిచేస్తుందని దానికి తోడు డబ్బు ఉండాలని డబ్బు ఉంటేనే ఎన్నికల్లో గెలుపొందుతామని ప్రచారం సైతం ఉంది. అన్ని పార్టీలు అన్ని వైపులా మేమే అంటే మేమే గెలుస్తామని ప్రచారం చేసుకుంటున్నాప్పటికీ కాంగ్రెస్ పార్టీకే పీఠం దక్కుతుంది పార్టీ అధినాయకత్వం చెబుతున్నారు. ధర్మసాగర్ మండల కేంద్రం కు సంబంధించిన సర్పంచ్ టికెట్ విషయంలో జంగా రాఘవరెడ్డికి సంబంధించిన వ్యక్తులకు మధ్య కడియం శ్రీహరి కి సంబంధించిన వ్యక్తుల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని అనుకుంటున్నారు. ఈ విషయంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కడియం శ్రీహరి జంగారావు రెడ్డి వేర్వేరు కాదని మేమంతా ఒకటేనని మా అభ్యర్థి ఒకరే వస్తానని ఆయన వివరణ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరినప్పటికీ ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ టికెట్ ఒక్కరే ఉంటారని ఆ ఒక్కరిని ఖచ్చితంగా గెలిపించి చూపెడతామని ఆయన తెలిపారు. ఆశావహులు ఎంతమంది ఉన్నప్పటికీ ఒకరికే టికెట్ వస్తుందని ప్రధానంగా ముగ్గురు పేర్లు ఉన్నప్పటికీ ఆ తదుపరి వచ్చే ఎన్నికల్లో పార్టీలో కచ్చితంగా గుర్తింపు వస్తుందని దాంతో పోటీలో ఉండే ముగ్గురు అభ్యర్థులు ఉండాలని ముఖ్య అభ్యర్థి ఉంటారని ఆయన వివరించారు. కడియం శ్రీహరి జంగా రాఘవరెడ్డి జంగారావు రెడ్డి కడియం శ్రీహరిగా పనిచేసి కచ్చితంగా ధర్మసాగర్ గ్రామపంచాయతీ పై కాంగ్రెస్ జెండాను ఎగరేసి తీరుతామని ఆయన అన్నారు. అభ్యర్థులు ఎంతమంది అయినా పోటీ మాత్రం మాకు ఎవరూ లేరని కాంగ్రెస్ అభ్యర్థులు దీమాగా ఉన్నారు. నోటిఫికేషన్ రాకముందే అధికార పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్థుల సైతం గ్రామంలో కుల సంఘాలను, మహిళా సంఘాలను, యువజన సంఘాలను కలుస్తూ మేము గెలిస్తే మీకేం కావాలి మమ్మల్ని గెలిపించడానికి మీరు మాకు సహకరించాలని కోరుతూ ఇప్పటికే ఇంటర్నల్ గా ప్రచారం షురూ చేశారు. గ్రామంలో నేటి ఎన్నికల్లో యువతతో ప్రధాన ఓటుగా ఉంటుందని అనుకుంటున్నారు. యువత ఎటు మొగ్గు చూపిస్తే అటువైపే గెలుపు ఉంటుందని చర్చించుకుంటున్నారు. అభ్యర్థులు ఎంతమంది ఉన్నా చివరి వరకు టికెట్స్ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన వ్యక్తి గెలుపొంది తీరుతాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. బిజెపికి సంబంధించిన నాయకులు మాత్రం అందుకు భిన్నంగా గ్రామపంచాయతీ చరిత్రలో అధికారపక్షంలో ఉండి సర్పంచిగా గెలిచింది ఒకే ఒక్కడు ఉన్నాడని వివరిస్తున్నారు. నేడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని టిఆర్ఎస్ పార్టీ నేతలు ఎప్పటినుండో ప్రచారం చేస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్నిచోట్ల రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించి తీరుతుందని పలువురు నేతలు అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టకుండా ఉన్నప్పటికీ గెలుపు మాదే మాకు మా అధిష్టానం సూచిస్తేనే ప్రజల్లోకి వెళ్దామని పలువురు అభ్యర్థులు అంటున్నారు. ప్రజాక్షేత్రంలో జయోపజయాలు దైవాదినంగా ఉంటాయని ఓటు ఎవరికి వస్తే ప్రజలు ఎవరు ఆదరిస్తే వారిదే గెలుపని అంటున్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ వర్ధంతి



**విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి11 మేజర్ న్యూస్ (సూర్య)పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసిన బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజన్ సంఘ్ వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,ఒక దేశంలో రెండు విధానాలు సరికాదని,లోక్ ఏకాత్మతా మానవతా వాదమే మనదేశపు అసలైన విధానమని చాటిన బిజెపి మౌలిక సిద్ధాంత రూప శిల్పి అన్నారు.పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం శివనగర్ లోని డాన్ బోస్కో నవజీవన్ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్,అధికార ప్రతినిధి ఆడేపు వెంకటేశ్, 35వ డివిజన్ అధ్యక్షులు వైట్ల గణేష్,బండి సుజాత, బోడకుంట్ల శివ శంకర్, శ్రీరామోజు రవి బూత్ అధ్యక్షులు మార్త ఉషారాణి, పావుశెట్టి స్వరూప,శ్రీనివాస్,కొత్తపేట కల్పన,శెట్టి రమేష్ సూరజ్, రోహిత్,సాయి, సంతోష్,కో- ఆర్డినేటర్ దివ్య, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణ వసతులు లేని విద్యార్థులకు మేడ్ వేస్ట్ సైకిల్ల పంపిణీ

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతమేలక్ష్యంగా సాగుతున్న మిడ్ వేస్ట్ యాజమాన్యం





నెల్లికుదురు ఫిబ్రవరి11మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా మిడ్ వెస్ట్ సంస్థ ముందుకు సాగుతోందనివారి సహకారంతో ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్నఅన్నారు.మంగళవారం మండలంలోని మునిగలవీడుజిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించడానికిప్రయాణవసతులు లేనిబాలికలకు మిడ్ వెస్ట్ లిమిటెడ్ యాజమాన్యం30 మంది బాలికలకుసైకిళ్లను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూచదువుకునే విద్యార్థులకు ప్రయాణ వసతులు లేవనిసిడబ్ల్యూ సి చైర్ పర్సన్ ని కోరడంతోవారు మిడ్ వేస్ట్జనరల్ మేనేజర్ నాయుడుని సంప్రదించడంతోయాజమాన్య దృష్టికి తీసుకువెళ్లి సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణిమాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎన్నో సేవలు అందిస్తూన్న మిడ్ వేస్ట్ యాజమాన్యాన్ని అభినందించారు.ఆడపిల్లల చదవను ప్రోత్సహించడానికి వారు చేస్తున్న సహకారాన్ని మర్చిపోకుండా విద్యార్థులు భవిష్యత్తునువిద్యతోతీర్చిదిద్దుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమైండ్స్అకౌంట్ ఆఫీసర్ మల్లయ్య,హెచ్ ఆర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు రామస్వామి,సలీం,భవాని,మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, యాకయ్య,విజయసాగర్,రంజిత్ కుమార్,ప్రసాదరావు పాల్గొన్నారు .

## మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన



కేసముద్రం,ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్,డీపీఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కొమిర వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్రజలకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, పరిసరాల పరిశుభ్రత పట్ల చైతన్యవంతం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులలో బండ వెంకన్న, జబర్దస్త్ రాజమౌళి,ఉప్పరి సురేష్, మిట్టగడుపుల భరత్,శారు వెంకటేష్,వంగూరి శ్రీనివాసరావు,దేశెట్టి ప్రవీణ్ కుమార్,పోతురాజు అశ్విని,చెడుపాక కవిత,ఈసం సింధుజ,సట్ల అంజలి,ఎండీ యాకుశావలి తదితరులు ఉన్నారు.

# అయోడిన్,ఐరన్ లోపాల వల్ల కలిగేరుగ్మతులపై అవగాహన





నెల్లికుదురు, ఫిబ్రవరి 11మేజర్ న్యూస్(సూర్య):అయోడిన్ మరియు ఐరన్ లోపాల వల్ల కలిగే రుగ్మతలపై విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందానికి కూడా అవగాహన కార్యమాన్ని ఏర్పాటు చేసినట్లు కేఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దయాకర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డిపార్ట్మెంట్ ఐటీసి స్మార్ట్ ఆశీర్వాద్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తీసుకునే ఆహార పాదార్థాలలో తగిన మోతాదులో అయోడిన్ వుండే విదంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అయోడిన్ తగిన మోతాదులో లేనట్లయితే పిల్లల పెరుగుదలపై అది చూపే ప్రభావాలు, శారిరక పెరుగుదలలో వచ్చే హెచ్చు తగ్గులను వారికి వివరించడం జరిగిందన్నారు.కార్యక్రమంలొ టీం సభ్యురాలు జల్గం కవిత,కొత్తపల్లి క్రాంతి, సునీత, సరస్వతి, మంగీలాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యంఎల్ హెచ్పిలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి- డాక్టర్ మురళీధర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(మేజర్ న్యూస్ (సూర్య )యం ఎల్ హెచ్ పి లు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని డాక్టర్ మురళీధర్ అన్నారు.స్థానిక ఐఎంఏ హాల్ లో జిల్లాలోని యం. యల్. యచ్ పి లు,ఇతర లైన్ శాఖల తో నిర్వహించిన సమన్వయ రివ్యూ సమావేశంనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి/ ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో యం ఎల్ హెచ్ పి లు తప్పనిసరిగా చేయాలని ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే అటువంటి వారిని సంపూర్ణ సురక్ష కేంద్రాలకు పంపించి నిర్ధారణ చేసి మందులు ఇప్పించాలని పేర్కొన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన కల్పించాలని,ఈ మధ్య కాలంలో హెచ్ఐవి కేసులు జిల్లాలో పెరగడం ఆందోళనకు గురి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన నిర్వహించినప్పుడు అపరిచితులతో లైంగిక సంపర్కం కూడదని, గర్భిణీ స్త్రీలకు విధిగా హెచ్ఐవి టెస్టును నిర్వహించడం ద్వారా ఒకవేళ హెచ్ఐవి పాజిటివ్ గా నిర్ధారణ అయితే తల్లి నుండి బిడ్డకు సంక్రమించకుండా చూసుకోవచ్చని, ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చునని ఆయన పేర్కొన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రలలో పనిచేసే ఎంఎల్ఎహెచ్పీలు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడం లో ముందంజ లో వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ యు ఓ రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ లు పురుషోత్తం , గీత,సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ లు, యం ఎల్ యచ్ పి లు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ శాంత రాజ్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

# క్షయ వ్యాధి నివారించాలి



### ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి

మరిపెడ,ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య):క్షయ (టీబి)వ్యాధి నివారించాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు.మంగళవారం మరిపెడ ప్రాథమిక వైద్య కేంద్రంలో టీబీ వ్యాధి నిర్ధారణ కొరకు శాంపిల్ తీసుకోవడం జరిగిందని అన్నారు.ఈ వ్యాధి నిర్ధారణ కొరకు 39 శాంపిల్స్ తీసుకొని జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని టీవీ నిర్ధారణ అయితే ఆరు నెలలు ఉచిత చికిత్స మరియు 500 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 85 మందికి ప్రతినెల టిబి మందులు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా మండలంలోని టీబీ అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆశ వర్కర్లకు సూచించారు.బీసీజీ వ్యాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 11(మేజర్ న్యూస్ సూర్య):వినియోగదారుల నుంచి కొనుగోలు చేసి, అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు వివరాలు వెల్లడించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి నిల్వ ఉంచారనే సమాచారం మేరకు ఓ వ్యక్తి ఇంటి ముందు నిల్వ ఉంచిన 10 బస్తాల్లోని సుమారు 4 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ మేరకు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, పంచనామా నిర్వహించారు. రేషన్ బియ్యాన్ని ముల్కనూర్ కు తరలించి, డీలర్ చాంద్ పాషా కు అప్పగించినట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు- సిఐ రాజ్ కుమార్



మరిపెడ,ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్(సూర్య): ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పిడి ఆక్ట్,మెయిన్స్ ఆక్ట్ పై చర్యలు తీసుకుంటామని మరిపెడ సిఐ రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఆదేశాల మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాపై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తామని ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠినమైన సెక్షన్ కింద పిడి పిపి ఏసిటీ,ఎంఐఎన్ఈఎస్ యాక్ట్ కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.అకేరు,పాలేరు వాగులలో ఇసుక తరలించడానికి అనుమతి లేదని అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు స్వాధీన పరుచుకొని న్యాయస్థానానికి అప్పగించడం జరుగుతుందని,ఇసుక అక్రమ రవాణా నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఎవరైనా ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించిన అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్ లు, స్టాక్ పాయింట్ లు భద్రత చర్యలు చేపట్టున్నట్లు సూచించారు.పోలీసు వారి సూచన మెరుగు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు యిక్రయించేందుకు అనుమతి ఉందన్నారు.ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ వారిపై పాత కేసులు ఉన్నట్లయితే వాటిని పరిగణలకి తీసుకొని శిక్ష రెట్టింపు చేయడం జరుగుతుందని వారు అన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,మేజర్ న్యూస్ (సూర్య ): ఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులను ఆదేశించారు.జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద (పీడీపీపీ యాక్ట్ , మైన్స్ యాక్ట్ ) కేసులు పెట్టడం జరుగుతుంది అన్నారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్య అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి






### తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

### మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హసన్పర్తి, ఫిబ్రవరి 11, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ అంబేద్కర్ భవన్ లో మంగళవారం మోషన్ జూనియర్ కాలేజ్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైనదన్నారు. విద్యార్థి యొక్క జీవితాన్ని మలుపు తిప్పే సమయం ఇంటర్మీడియట్ లోనే ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే ప్రయత్నం ఈ ఇంటర్మీడియట్ దశ నుండే ప్రారంభించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలంటే ప్రతి విద్యార్థి ఇప్పటినుండి క్రమశిక్షణతో, సమయపాలనతో, ప్రణాళిక బద్దకంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ తన గేయాలతో విద్యార్థులను అలరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ బరుపాటి గోపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పెద్దల పట్ల గౌరవంతో ఉండాలని, విద్యార్థి దశలో దురాలోచనలకు దూరంగా ఉండాలని, ఈ దశ లో క్రమశిక్షణతో కూడిన విద్యను ఎవ్వరు నేర్చుకుంటారో వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు. పరీక్షల సమయంలో మానసిక ఆందోళన చెందకుండా ఎలా ఉండాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజ్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనూజ్ కుమార్, సాహెయల్ కథ్యాల్, రామన్, ప్రదీప్ పట్నాయక్, అవినాష్, సురేందర్, సుధాకర్, కాలేజీ సిబ్బంది రాజు, అరుణ్, శనిగరపు సుమన్, శశి, శివ, నాగరాజు, రవీందర్, రచ్చ కుమార్, అరుణ, శిల్ప, ధరణి, మౌనిక, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

### 301 పోలింగ్ స్టేషన్లు..41,771 ఓటర్లు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 11(మేజర్ న్యూస్ సూర్య):గ్రామపంచాయతీ ఎన్నికలకు మండల యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఓటర్ తుది జాబితా ఇప్పటికే సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల విధులపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని గట్లనర్సింగాపూర్ లోని రైతు వేదికలో మంగళవారం ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు స్టేజి 1 రిటర్నింగ్ అధికారులు 8, స్టేజి 2 సహాయ రిటర్నింగ్ అధికారులు 25 మందిని ఎంపిక చేశారు. రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ అధికారి సుధాకర్ రెడ్డి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, స్వీకరించిన నామినేషన్ల జాబితాను విడుదల చేయడం, పరిశీలన చేయడం, నామినేషన్ల తిరస్కరణ, తిరస్కరించడానికి గల కారణాలను రికార్డు చేయడం, అర్హుల జాబితా తయారీ, ఉపసంహరణలు, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెల్లడించడం, గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు.

**సిద్ధమైన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు**

భీమదేవరపల్లి మండలంలో ఓటర్లకు సంబంధించిన జాబితాను విడుదల చేశారు. గ్రామపంచాయతీ ఓటర్ల సంఖ్య 41,771 కి చేరింది. మొత్తం ఓటర్లలో మహిళలే ఎక్కువ మంది ఉండటం విశేషం. పురుషులు 20,408 ఉంటే, మహిళా ఓటర్లు 21,363 మంది ఉన్నారు. భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలకు 232, మండల ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు 69,మొత్తం 301 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు.





## డిటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 11(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డి టి ఎఫ్ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షునిగా దాసరి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, స్వప్న, కార్యదర్శులుగా ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, కిరణ్, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాస్ రెడ్డి, సునీతా దేవి, కిషన్, చిరంజీవి, సభ్యులుగా ప్రవళిక, కమలాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దాసరి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటేనే సమాజానికి మేలు జరుగుతుందని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

### ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,ఫిబ్రవరి 11 (సూర్య న్యూస్):అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలిపారు.మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కచ్చితంగా అమలు చేస్తామని, ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామన్నారు.గతంలో ఇట్టి ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారిని బైండ్ ఓవర్ చేయడం జరుగుతుందని,ప్రజలు కూడా అనుమతులు లేని ఇసుక రవాణా ఎవరైనా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం అమలు చేయడం జరుగుతుందని చట్టానికి వ్యతిరేకంగా ఎవరు ఇసుక రవాణా చేసిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

### ఫిబ్రవరి 28న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్

### డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న



దంతాల పల్లి,ఫిబ్రవరి 11(సూర్య న్యూస్ ):కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందుత్వ మతోన్మాదుల విదానాలను వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న నిర్వహించే ఆల్ ఇండియా సదస్సులను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముందంపల్లి వీరన్న అన్నారు.మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలో మాస్ లైన్ ఆధ్వర్యంలో జరుగు ఆల్ ఇండియా సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ తీవ్ర సమస్యల పై దేశవ్యాప్త ఉద్యమాల్ని తీవ్రతరం చేయనున్నామని అన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 25 వరకు గ్రామాలు,పట్టణాలు నగరాలలో విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని, తెలిపారు.దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం,పేదరికం,ఆకలి చావును,వలసలకు మోడీ సర్కార్ ఆదాని,అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల అనుకూల పాలన కారణం అన్నారు.

# దేవునూరు గుట్టల సర్వేలో తేలని పంచాయతీ









### రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల

### జాయింట్ సర్వే మరోసారి విఫలం

ధర్మసాగర్ ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్) గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న రెవెన్యూ ఫారెస్ట్ అధికారుల మధ్య సమన్వయం కుదరకపోవడంతో మరోసారి ఈ సర్వే వివాదంగా మారింది. దేవునూరు గ్రామంలోని 531 సర్వే నెంబర్ లో సొంటి రెడ్డి రవీందర్ రెడ్డి, సొంటి రెడ్డి అనిత రెడ్డి పేరుపై దాదాపు 17 ఎకరాల భూమి మరోసారి వివాదంగా మారింది. ఈ 17 ఎకరాల్లో 2007వ సంవత్సరంలోనే పాండురంగారావు ప్రొఫెసర్ ద్వారా వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినట్లుగా పట్టేదారులు అంటున్న రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఆ ప్రాంతంలో గుడిని నిర్మించుకున్న ఆనవాళ్ళు సైతం కనబడుతున్నాయి. వెంకటేశ్వర స్వామి దేవాలయం, గణపతి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయానికి పునాది పనులు పూర్తిచేసినట్లు కనపడుతున్నాయి. ఈ భూమిపై నిర్మిస్తున్న నిర్మాణాలు అక్రమం అంటూ 2010లోనే ఫారెస్ట్ అధికారులు నిలిపివేసినట్లుగా పట్టేదారులు జాయింట్ సర్వే నిర్వహించిన వాళ్ళు తెలిపారు. గుట్ట క్రింది భాగం నుండి దాదాపు రెండు మూడు కిలోమీటర్ల పైచిలికే కాలినడక ద్వారా వెళ్లాల్సి ఉంది. పట్టేదారులుగా చెప్పుకుంటున్న వీరు ఆ ప్రాంతంలో తండ్రి తాత నుండి సంక్రమించిన భూమిగా చెబుతున్నారు. నేడు నిర్వహించిన జాయింట్ సర్వేలో సరిహద్దులు చూపించిన అనంతరం పంచినామా చేయగా పంచినామాను ఫారెస్ట్ అధికారులు వ్యతిరేకించారు. ఈ ప్రాంతంలో ఇలాంటి సాగు చేయలేదని అక్రమంగా ఫారెస్ట్ లో చొరబడి నిర్మాణాలు చేస్తేనే గతంలో అడ్డుకున్నామని అధికారులు వివరించారు. పట్టేదారు కోర్టు లో వేసిన కేసు ముగిసిపోయిందని అయితే నేడు మరొక ఆర్డర్ తో వచ్చినట్లు చెబుతూ రీ సర్వేకు కలెక్టర్ ద్వారా తాము వచ్చామని సర్వే అధికారులు చెబుతున్నారు. రిట్ పిటిషన్ నెంబర్ 34292/2024 ప్రకారంగా కలెక్టర్ ఆదేశానుసారంగానే తామంతా జాయింట్ సర్వేకు వచ్చినట్లుగా అదికారులు తెలిపారు. ఈ జాయింట్ సర్వేలో సర్వే అధికారులు ఏడి శ్రీనివాస్ డి ఐ పవన్ సర్వేర్ సురేందర్ తోపాటు ఎఫ్ఆర్ఓ బిక్షపతి, డిప్యూటీ ఎఫ్ఆర్వో మోహన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రతన్లాల్ పాల్గొన్నారు. సర్వేయర్ తన రిపోర్టును వ్రాసి సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో సర్వేలో అటవీ ప్రాంతం ఉందని, పశుపక్షాదులు తిరిగే ప్రాంతంగా రిపోర్టులో రాయలేదని అంటూ ఎఫ్ ఆర్ బిక్షపతి పంచ నామాను వ్యతిరేకించారు. దీంతో ఫారెస్ట్ అధికారులకు సర్వే అధికారులకు, పట్టేదారులుగా చెప్పుకుంటున్న వారికి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో సదానందం ను వివరణ కోరగా గతంలో దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకున్న మాట వాస్తవమేనని దేవాలయ నిర్మాణం అటవీ ప్రాంతంలోనే ఉందని ఆయన తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





### జిల్లా సమాచార అధికారి సుధీర్

హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 11 మేజ్ న్యూస్ సూర్య:ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవడం ద్వారా సైబర్ ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా సమాచార అధికారి (డి.ఐ.ఓ) సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (ఐడిఓసి) వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్.ఐ.సి) వారి ఆధ్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం (సేఫర్ ఇంటర్‌నెట్ డే) సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బందికి సురక్షితమైన ఇంటర్‌నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలకు సంబంధించిన ఇంటర్‌నెట్ సేవలపై సందేహములను నివృత్తి చేశారు. సైబర్ భద్రత పై అవగాహన, బలమైన పాస్‌వర్డ్ వినియోగం, ద్విపాత్రిక ధృవీకరణ (2ఎఫ్.ఏ) సురక్షిత వెబ్ బ్రౌజింగ్, సైబర్ నేరాల నివేదిక విధానాల గురించి, ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఉపయోగించుకునే మార్గాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం నివారణ, వ్యక్తిగత డేటా రక్షణ, సమాజంలో సైబర్ మోసాలు, హ్యాకింగ్, ఫిషింగ్, తదితర అంశాలపై (డి.ఐ.ఓ) సుధీర్ వివరించారు.అదేవిధంగా మాల్వేర్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో సురక్షిత డిజిటల్ ప్రవర్తన అలవర్చుకోవడం అత్యవసరమని నిపుణులు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి గౌరీశంకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అనంత రామకృష్ణ, ఈడిస్ట్రిక్ -జిల్లా మేనేజర్ (ఈడిఎమ్) శ్రీదర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.